ప్రజాశక్తి
శుక్రవారం 31 అక్టోబర్ 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

ముంపు-ముప్పు



అమరావతి వద్ద వర్షాలకు రాలిపోతున్న పత్తి

- తుపాను తాకిడికి రైతుల విలవిల
- పొలాల్లో నీరు బయటకు పంపేందుకు ప్రయాస
- గుంటూరులో 60 వేలు, పల్నాడు జిల్లాలో 70 వేల ఎకరాల్లో పంట నష్టం



ఉధృతంగా ప్రవహిస్తున్న నల్లమడ వాగు




పల్నాడు జిల్లా కారంపూడి వద్ద నేలవాలిన వరి పైరు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

మొంథా తుపాన్ ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో పొలాల్లో రెండు మూడు అడుగుల మేర నీరు చేరి పంటలు దెబ్బతింటున్నాయి. నీరు బయటకు పంపేందుకు రైతులు ప్రయాస పడుతున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పెదనందిపాడు, కాకుమాను ప్రాంతాల్లో నల్లమడ వాగు పొంగి ప్రవహిస్తోంది. చిలకలూరిపేట, నరసరావుపేట నియోజకవర్గాల్లో వరద నీరు నల్లమడ వైపు పరుగులు తీసి ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. గత రెండ్రోజుల్లో చిలకలూరిపేటలో 226 మిల్లీ మీటర్లు, నాదెండ్ల 184, యడ్లపాడు 156, ప్రత్తిపాడు 145.8, పెదనందిపాడులో 122 మిల్లీ మీటర్లు, కాకుమాను 121 మిల్లీమీటర్లు వర్షం కురవడం వల్ల ఈ మండలాలన్నింటిని నుంచి వచ్చే వర్షం నీరు ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను మండలాలను ముంచెత్తింది. పల్నాడు జిల్లాలోని అన్ని మండలాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవడం వల్ల రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారు. నష్టం మరింత పెరుగుతోంది. వినుకొండ, చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల పరిధిలో దాదాపు 70 వేల ఎకరాల్లో పైర్లు నీట మునిగింది. గుంటూరు జిల్లాలోని తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో అధిక నష్టం వాటిల్లింది.

అధికారులు రూపొందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం జిల్లా మొత్తం మీద 60 ఎకరాల్లో పైర్లు నీట మునిగాయి. 140 గ్రామాల్లో 20,534 మంది రైతులకు చెందిన 33 వేల ఎకరాల్లో వరి, 90 గ్రామాల్లో 11,421 మంది రైతులకు చెందిన 23 వేల ఎకరాల్లో పత్తి, 48 గ్రామాలకు చెందిన 2161 మంది రైతులకు చెందిన 3800 ఎకరాల్లో అపరాల పంటలు దెబ్బతిన్నాయని అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. 2లో





పులిచింతల ప్రకాశం బ్యారేజ్ నుంచి నీటి విడుదల



5లో

తాడేపల్లి ప్రాంతంలో దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలిస్తున్న బాబూరావు, తదితరులు

పంట నష్టం అంచనా వేసి రైతుల్ని ఆదుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు సిహెచ్ బాబూరావు

తుపాను నష్ట నివేదికలు అందజేయాలి

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా - 8 లో

పెండింగ్ సబ్సిడీ నిధులు విడుదల చేయాల్సిందే

మంగళగిరి ఎపిఐఐసి కార్యాలయం వద్ద గిరిజన పారిశ్రామికవేత్తల అర్ధనగ్న ప్రదర్శన - కమిషనర్ హామీతో ఆందోళన విరమణ మెయిన్‌లో

సిఎం మాటలకు భిన్నంగా క్షేత్రస్థాయి పరిస్థితి

- నష్ట అంచనాల నమోదు ఎక్కడ చేశారు?
- తక్షణమే పొలాలకు వెళ్లి నష్టాన్ని నమోదు చేయాలి
- వరి ఎకరాకు రూ.25 వేలు, ఇతర వాణిజ్య పంటలకు రూ.50 వేలు చొప్పున పరిహారం ఇవ్వాలి
- దెబ్బతిన్న పైర్లను పరిశీలించిన రైతు, కౌలురైతు సంఘాలు



గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో వాలిపోయిన వరి పైరును పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు



పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలో పైర్లను పరిశీలిస్తున్న రైతు, కౌలురైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్, కొల్లిపర, పల్నాడు జిల్లా

మొంథా తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలంచేసి దెబ్బతిన్న పంటలను సత్వరమే నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకరరెడ్డి డిమాండ్ చేశారు. తెనాలి డివిజన్ పరిధిలోని బుర్రిపాలెం, కొల్లిపర, దావులూరు, జముడుపాడు గ్రామాల్లో, పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని యలమంద, చిన్న తురకపాలెం, చింతలపాలెం, గోనెపూడి గ్రామాల్లో దెబ్బతిన్న పైర్లను రైతు, కౌలుసంఘం నాయకులు గురువారం పరిశీలించారు. అనంతరం తెనాలిలోని సిఐటియు కార్యాలయంలో విలేకర్లతో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పొలాలను అధికారులు పరిశీలిస్తారని సిఎం చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదన్నారు. ఇప్పటి వరకు ఎక్కడైనా నమోదు చేశారా? అని ప్రశ్నించారు. పైగా నమోదు చేయాలనే ఆదేశాలు తమకు ఉన్నతాధికారుల నుండి రాలేదంటూ 2లో

వీధి కుక్కలకు, ఆవులకు వింత వ్యాధి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కలకు, సంచార ఆవులకు వింత వ్యాధి సోకటం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. పట్టణంలో చికెన్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడే పారేయడంతో వాటిని తింటున్న వీధి కుక్కలు, చెత్త కుండీల పక్కన ఉండే ఇతర వ్యర్థాలను తిన్న వీధి కుక్కలు, ఆవులు అనారోగ్యం బారిన పడుతున్నాయని కొందరంటున్నారు. చర్మ సంబంధిత వ్యాధులకు గురైన కుక్కలతోపాటు ఇతర గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలను చూస్తునే భయంగా ఉందని, చిన్నారులు, విద్యార్థులపై ఎప్పుడు దాడి చేస్తాయోనని తల్లిదండ్రులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు దీనిపై సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రోడ్లపై వచ్చే పోయే వారిపై వెంటపడి కరుస్తుండటం, కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో వెళ్లేవారిని సైతం వెంబడిస్తున్నాయి. కుక్కలు వెంబడించటంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కిందపడి పోయి తీవ్రగాయాలైన ఘటనలున్నాయి.

సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి - రెంటచింతల : సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఉత్తీర్ణత తప్పనిసరన్న సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో టీచర్లలో ఒకింత ఆందోళన వ్యక్తమవుతోంది. ఇన్నేళ్ళు పాఠాలు బోధించిన తాము ఇప్పుడు పరీక్ష రాయడం ఏంటని పలువురు ఆవేదన వక్తం చేస్తున్నారు. ఇన్ సర్వీసు వారికి మినహాయింపు ఇవ్వాలని ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి లేఖలు రాశాయి. ప్రైవేట్ విద్యాలయాల్లో పని చేసే వారికి టెట్ తప్పనిసరి చేయడంతో వారు కూడా సన్నద్ధులవుతున్నారు. 2011 ముందు రెంటచింతల మండలంలో టీచర్ ఉద్యోగాల్లో చేరిన వారు దాదాపు 32 మంది దాకా వున్నట్లు సమాచారం. విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(2) ప్రకారం సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని రిటైర్డు టీచర్ డాక్టర్ చిన్నమ్మ కోరారు. 20 నుంచి 30 ఏళ్లు పనిచేసి వారికి టెట్ పరీక్ష తప్పనిసరి అనే నిబంధన ఇబ్బందికరమని ఆమె పేర్కొన్నారు.



పోలీసులు, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి - నరసరావుపేట : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నందు పోలీసు సిబ్బందికి, జిల్లాలోని పాఠశాలల విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీస్ సిబ్బందికి... ప్రస్తుత కాలంలో పోలీసు వ్యవస్థలో సాంకేతికత పరిజ్ఞానాల పాత్ర అనే అంశంపైన, విద్యార్థులకు... స్త్రీలు, పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడంలో విద్యార్థుల పాత్ర అనే అంశంపైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలను ఎఆర్ డిఎస్పి జి.మహాత్మా గాంధీరెడ్డి, అడ్మిన్ ఆర్ఐ యం.రాజా, ఎమ్టి ఆర్ఐ.ఎస్.కృష్ణ, ఎఎన్ఎస్ ఆర్ఐ వై.యువరాజ్ పర్యవేక్షించారు.

తాడికొండ - కంతేరుకు నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి - తాడికొండ : తుపాను నేపథ్యంలో తాడికొండ కంతెరు మార్గంలో ఎర్రవాగు లోలెవెల్ వంతెన పైనుండి ప్రవహిస్తున్న వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. మంగళగిరి, విజయవాడ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం తరవాత వరద తగ్గుముఖం పట్టడంతో లారీలు, బస్సులు రాకపోకలు సాగించాయి. ప్రమాదాలు జరగకుండా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.



ముంపు-ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా కాకుమాను, పెదనందిపాడు మండలాల్లోని దాదాపు 10 వేల ఎకరాల్లో వరి, పత్తి, మిరప, అపరాలు పంటలు పూర్తిగా నీట మునిగాయి. నల్లమడ డ్రెయినులోకి ఈ నీరు అంతా చేరాల్సి ఉన్నా ఇందుకు అనువైన పారుదుల సదుపాయాల్లేక పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇప్పటికే ఎకరాకు రూ.20 వేలకు పైగా పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. పెదనందిపాడు మండలంలో నక్క వాగు, మేకల వాగు పొంగడంతో కొప్పర్రు, అన్నపర్రు, వరగాని గ్రామాల్లో పంటలు, లోతట్టు ప్రాంతాలు వరద బారిన పడ్డాయి. నల్లమడ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో కొండపాటూరు, అప్పాపురం గ్రామాల మధ్య నల్లమడ వాగుకు గండిపడి సమీపంలోని వెయ్యి ఎకరాలకు వరి పంట నీట మునిగింది. చాలా కాలంగా నల్లమడ వాగు ఆధునీకరణ పనులు పెండింగ్‌లో ఉండటంతో పరిస్థితి మరింత దుర్భరంగా మారింది. నక్క వాగు, మేకల వాగు లలో తూటుకాడ, గుర్రపు డెక్క పేరుకుపోయింది. పెదనందిపాడు వంతెన వద్ద నల్లమడ వాగు కట్టమీద 40 కుటుంబాల వారి ఇళ్లలోకి నీరు రావడంతో వారిని పునరావస కేంద్రాలకు తరలించారు. వరదొచ్చిన ప్రతిసారీ తాత్కాలికంగా పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారే కానీ శాశ్వతంగా పరిష్కరించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

పల్నాడులో పత్తి, మిర్చికి అపార నష్టం

పల్నాడు జిల్లాలోని 28 మండలాల్లో వరి, ప్రత్తి, మిర్చి, కంది పంటలకు నష్టం వాటిల్లింది. ప్రాథమిక సమాచారం ప్రకారం వివిధ మండలాల్లో 70 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంచనా. చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల, పిడుగురాళ్ల, వినుకొండ, ఈపూరు, బొల్లాపల్లి, శావల్యాపురం, నూజెండ్ల, కారంపూడి, పెదకూరపాడు, అమరావతి మండలాల్లో నష్టం అధికంగా ఉన్నట్లు తెలిసింది. గాలులకు వరి నేలవాలడంతో వరి దుప్పులను కట్టలుగా కట్టి నిలబెట్టుకుంటున్నారు. పత్తి తీయడానికి సిద్ధంగా ఉన్నా తడవడం వల్ల వెంటనే తీసి ఆరబెడితే గుడ్డిపత్తిగా మారుతుంది. కాయ, పూత బాగా రాలిపోవడం వల్ల నష్టం అంచనాకు అందడం లేదు.

పులిచింతల, ప్రకాశం బ్యారేజీకి వరద

పులిచింతల ఎగువన, దిగువన కురిసిన వర్షాలతో పాటు ఖమ్మం, ఎన్‌టిఆర్ జిల్లాల్లో కురిసన భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజీకి వరద తాకిడి పెరిగింది. గురువారం రాత్రి ఏడు గంటలకు అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. నదీపరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. బ్యారేజీకి ఎగువ నుండి 5 లక్షల 82 వేల క్యూసెక్కులు నీరు వస్తుండగా అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. గురువారం రాత్రికి 6 లక్షల50 వేల క్యూసెక్కులు నీరొస్తుందని అధికారులు లంచనా వేస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి వరద తాకిడితో దిగువన ఉన్న కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని లంక గ్రామాలకు ముంపు సమస్య ఏర్పడింది. పులిచింతల నుంచి నీటి విడుదల వల్ల దాచేపల్లి, మాచవరం, అచ్చంపేట, అమరావతి, తుళ్లూరు, తాడేపల్లి మండలాల్లో ముంపు సమస్య పొంచి ఉంది. పులిచింతల నుంచి తమకు సమాచారం లేకుండా నీటి విడుదలపై తండాలకు చెందిన రైతులు గురువారం ఆందోళన చేశారు. పులిచింతల నుంచి 98 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

సిఎం మాటలకు భిన్నంగా క్షేత్రస్థాయి పరిస్థితి

(మొదటి పేజీ తరువాయి)

దావులూరు వీఆర్వో, సచివాలయ, వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, పంట నష్టాన్ని తక్షణమే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరా వరికి రూ.25 వేలు, అరటి, పసుపు, క్యాలీఫ్లవర్, తదితర వాణిజ్య పంటలకు రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. గతంలో రైతులకు ఉపయుక్తంగా ఉన్న పంటల బీమా విధానాన్ని కూటమి ప్రభుత్వం మార్చిందని, రైతుల భాగస్వామ్యం పేరుతో ఉచిత పంటల బీమాకు రైతుల్ని దూరం చేసిందని విమర్శించారు. ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ తుపానుకు ముందు అధిక వర్షాల వల్ల కూడా నిమ్మ తోటలు భారీగా దెబ్బతిన్నాయని, నిమ్మ రైతులనూ ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం కొల్లిపర, దుగ్గిరాల మండల నాయకులు ముక్కంటి, వై.బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా గోనేపూడి గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణ్‌బాబుకు వినతి పత్రం అందించిన సందర్భంగా రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు మాట్లాడారు. పత్తి, వరి, కూరగాయల పంటలతో పాటు ఇటీవల నాటిన మిరప తోటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులంతా రూ.లక్షల్లో ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన చిన్న, సన్నకారు రైతులని అన్నారు. పంట చేతికొచ్చే సమయంలో తుపాను వల్ల వారంతా తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. సాగుదారులలో ఎక్కువ మంది కౌలురైతులున్నారని వీరికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందడం లేదని చెప్పారు. వీరందరికీ పరిహారం ఇవ్వడంతోపాటు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల పెట్టుబడి సాయం ఏకమొత్తంలో అందించాలన్నారు. దెబ్బతిన్న పంటలను సైతం ప్రభుత్వమే నిబంధనల్లేకుండా కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు లక్ష్మయ్య, సుంకర చెంచురామరాజు, జాలాది నాగేశ్వరరావు, శ్రీహరి, కందుల రామాంజనేయులు, చేపల కోటేశ్వరరావు, ఇండ్లమూరి లక్ష్మయ్య, చేపల శ్రీనివాసరావు, సుంకర చెంచయ్య పాల్గొన్నారు.



తుపాను బాధితులకు ఎమ్మెల్యే భోజనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: తుపాను వల్ల నిరాశ్రయులైన పేదలకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం తన సొంత నిధులతో భోజన సదుపాయం కల్పించారు. టిడ్కో గృహ సముదాయం వద్ద ఆహారంతోపాటు నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఎస్.ఆర్.కెటి కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, లింగంగుంట్ల ఎస్.టి కాలనీల్లో వారికి భోజనం, నీరు, మందులు ఏర్పాటు చేశారు.

ఏసీ రూముల్లో కాదు.. పొలాల్లోకి రండి : మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తుపాను వల్ల నష్టపోయిన రైతులు, కౌలురైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కోరారు. మండలంలోని గుత్తికొండలో పైర్లను ఆయన గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు అధికారులు ఏసీ రూముల్లో కూర్చోవడం కాదని, క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించాలని, నష్ట అంచనాలు వేసి బాధితులందరికీ పరిహారం అందేలా చూడాలని అన్నారు. పల్నాడు జిల్లాలో ఒక్క కూటమి నాయకుడు కూడా రైతులని పరామర్శించలేదని, చంద్రబాబు హెలికాప్టర్లలో తిరుగుతున్నారే తప్ప కింది స్థాయిలో రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి సంవత్సరం రూ.20 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రెండేళ్లలో రూ.5 వేలే ఇచ్చిందని, మిగతా డబ్బును ఇప్పుడైనా ఇస్తే రైతులకు ఉపశమనంగా ఉంటుందని అన్నారు. నష్టపోయిన రైతులలో కేవలం కూటమి పార్టీ నాయకులకే పరిహారం ఇస్తామని అధికారులకు స్థానిక ఎమ్మెల్యే చెప్పటం దారుణమని, పరిహారం విషయంలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తే సహించబోమని అన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్‌పై ఎంఎంఎం ఫార్మసీ విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మెదడు భాగాలకు రక్తప్రసరణ ఆగిపోవడం వల్ల సంభవించే తీవ్రమైన పరిస్థితిని బ్రెయిన్ అటాక్ లేదా బ్రెయిన్ స్ట్రోక్ అని పిలుస్తారని నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ జనరల్-నరాల వైద్య నిపుణులు డాక్టర్ నెల్లూరి రమేష్ అన్నారు. నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి ఎంఎంఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ నెల్లూరి రమేష్ మాట్లాడుతూ బ్రెయిన్ అటాక్‌కు సమయానుకూలంగా చికిత్స అందించకపోతే ప్రాణాపాయం లేదా శాశ్వత వికలాంగత్వం కలగవచ్చన్నారు. రక్తపోటు, మధుమేహం, ధూమపానం, అధిక కొలెస్ట్రాల్, మోటాపన వంటివి స్ట్రోక్‌కు ప్రధాన కారణాలని వివరించారు. స్ట్రోక్ లక్షణాలను గుర్తించడానికి ఎఫ్ఎఎస్టీ పద్ధతి గుర్తుంచుకోవాలని, తక్షణ వైద్య సహాయం పొందడం వల్ల రోగి ప్రాణాలను కాపాడుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్.రాజిని, షాలేంరాజు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వివిఐటియులో 'ఐక్యా 2కే25'

ప్రజాశక్తి - పెదకాకాని

నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి నందు ఐఈటీఈ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఐక్యా 2కే25 సాంకేతిక సదస్సు గురువారం ఘనంగా ప్రారంభమైనట్లు విశ్వవిద్యాలయం ప్రో చాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ప్రారంభోత్సవానికి సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ సి.హెచ్ దినేష్‌రెడ్డి ఐఆర్ఎస్ఈఈ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సదస్సులో 30 కళాశాలకు చెందిన 1400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సులో కోడ్ వర్డ్,స్పెల్ బిడ్, ఐక్యా ఇన్నోవేషన్ హాక్ థాన్, హాగ్వార్ట్స్ హంట్ వంటి 15 సాంకేతిక అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ



సందర్భంగా సి.హెచ్ దినేష్‌రెడ్డి ఐఆర్ఎస్ఈఈ మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్‌పై దృష్టి సారించాలని చెప్పారు. గేట్ పరీక్ష, యూపిఎస్సి పరీక్షలను లక్ష్యంగా చేసుకుని నియామకాలు పొందాలని సూచించారు. అనుకున్న లక్ష్యాలు సాధించేవరకూ నిరంతరం శ్రమించాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ డా కె.గిరిబాబు, ఈ.సీ.ఈ విభాగాధిపతి డా ఎమ్.భానుమూర్తి ఐఈటీఈ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యభిచార ముఠా గుట్టురట్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు వారి తోట 8 వ లైనులో గెస్టు రూమ్ నిర్వహిస్తున్న ఒక హోటల్‌లో ఆర్గనైజింగ్ వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులను పట్టుకున్నట్లు జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నందివెలుగు రోడ్డులోని మసీదు వద్ద సింగిల్ నంబర్ లాటరీ నిర్వహిస్తున్న వనిమిరెడ్డి నంది మోహన్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ రెండు కేసులను కొత్తపేట, పాత గుంటూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

మహారాజశ్రీ 1వ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఇ.పి. నెం. 80/2025 ఓ.యస్. నెం. 836/2022

బిట్వీన్ :
బొద్దులూరి సుబ్బారావు .... డిహెచ్ఆర్
వర్సెస్
కొడాలి సురేష్‌బాబు .... జెడిఆర్

టు, :
కొడాలి సురేష్‌బాబు, తండ్రి : సాంబశివరావు, వయస్సు 70 సం॥లు, హిందు, వ్యాపారం, నివాసం : డోర్ నెం. 2-252, గుడివాడ గ్రామం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా.

పైన పేర్కొన్న ఇ.పి.లో మీకు గౌ॥ కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు కావాలనే తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. గౌ॥ కోర్టువారు ది. 26-10-2025న ఈ దినపత్రిక ద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా ఆదేశించి వున్నారు. కావున మీరు ది. 24-11-2025న పైన పేర్కొన్న న్యాయస్థానంలో వ్యక్తిగతంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ సంజాయిషీ తెలియజేసుకొన వలసినది. లేనిచో మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయటమైనది.

(గౌ॥ శ్రీ కోర్టువారి ఆదేశానుసారం)

నన్నపనేని మాధవరావు,
మరియు సహచరులు,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాదులు.
సెల్ : 94932 44873.

IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) :: GUNTUR
O.S. No. 308/2021

Between
Venna Narsi Reddy ... Plaintiff
and
1. Sri Vigneswara Jewellers
2. Lakkireddy Venkateswara Reddy
.. Defendants

To: Sri Vigneswara Jewellers, Rep. by its Authorized Signatory, Lakkireddy Venkateswara Reddy D1 & D2 residing at D.No.15-6-85, Redla Bazar, Kotha Maseed, Old Guntur, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు సమన్లు సబ్సిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం ది.12-11-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున ఉదయం గం॥ 10-30 ని॥ లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలు గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది: 12-11-2025

ఇట్లు
బి. రమేష్,
వాది తరపు న్యాయవాదులు
సెల్ నెం. 789311 5011

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
EA 83/2025 in EP 11/2019
in OS 523/2016

Between
వెలివెల కిరణ్మయి, భర్త : లేటు సాంబశివరావు, విజయవాడ. ... పిటీషనర్ / డిహెచ్ఆర్
బండ్ల అంజని క్రాంతి మరియు వగైరాలు
.... రెస్పాండెంట్స్/జెడిఆర్స్

టు
1) బండ్ల అంజనిక్రాంతి, భర్త : లేటు బ్రహ్మానందబాబు, R/o: ఇ.టి. కాలనీ, నాగమణి ట్రెడిషనల్ ఫుడ్ ఎదురు, డోర్ నెం. 4-30-33/2, ఐతానగర్, తెనాలి.
.... రెస్పాండెంట్ /1st JDR
2) యలమంచిలి తేజశ్రీ, భర్త : రవికుమార్, R/o: ఇ.టి. కాలనీ, నాగమణి ట్రెడిషనల్ ఫుడ్ ఎదురు, డోర్ నెం. 4-30-33/2, ఐతానగర్, తెనాలి.
.... రెస్పాండెంట్ /2nd JDR
3) బండ్ల వెంకట్, తండ్రి : లేటు బ్రహ్మానందబాబు R/o: ఇ.టి. కాలనీ, నాగమణి ట్రెడిషనల్ ఫుడ్ ఎదురు, డోర్ నెం. 4-30-33/2, ఐతానగర్, తెనాలి.
.... రెస్పాండెంట్ /3rd JDR
4) బండ్ల విజయ్, తండ్రి : లేటు బ్రహ్మానందబాబు R/o: ఇ.టి. కాలనీ, నాగమణి ట్రెడిషనల్ ఫుడ్ ఎదురు, డోర్ నెం. 4-30-33/2, ఐతానగర్, తెనాలి.
.... రెస్పాండెంట్ /4th JDR

సదరు ఇ.పి. 11/19ని రెస్టోర్ చేయమని పై నెంబరు ఇ.ఎ. 83/25 నెంబరున పిటీషనర్ / డిహెచ్ఆర్ పిటీషన్ దాఖలు చేయగా ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టు ద్వారా పంపించినను మీరు తీసుకొనక **Evade** చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పేపరు ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు చేసినారు. కావున మీరు ది. 11-11-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది, లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 11-11-2025

శ్రీ పరుచూరి శ్రీహరి ప్రసాద్,
పిటీషనర్ / డిహెచ్ఆర్ తరఫు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 8121803673

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE 1 ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 729/ 2019

Between:
State Bank Of India, RACPC,Guntur, Rep.by it's AGM & Another ...Plaintiffs
And
Baji Shaik & Others .... Defendants
To.
D-1: Baji Shaik,S/o.Sattar,Driver, APSRTC, Door No.12-9-14, Masjid Steet,Pandurangapet, Tenali,Guntur Dist.
D-3: Shaik Basha,S/o.Masthan Vali, Door No.10-16,(Near) Mutyalamma Gudi Amaravathi,Guntur dt.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో 1 & 3 వ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది : 18-11-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 18-11-2025

లక్కరాజు బాలకోటేశ్వర రావు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

SUIT SUMMONS
IN THE COURT OF THE HON'BLE V ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S.NO: 1170 / 2022

Between:
Ravipati Adisedhaiah ..... Plaintiff
AND
Popuri Satyanarayana ...... Defendant
To,
Popuri Satya Narayana,S/o.Subbaiah,R/o. Flat No.405, Satya Nivas Apartment, 2/12, Brodipet, Guntur City, Guntur Dist.

పై నెంబరు దావాలో వాది తనకు రావాల్సిన ప్రామీసరీ నోటు బాకీ వసూలు కొరకు ప్రతివాది పై దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:13-11-2025న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:13-11-2025.

కె.దేవరాజన్,
వాది తరపు అడ్వకేట్,
2/2వలైను, అరండల్ పేట, గుంటూరు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, TENALI
DEBTOR I.P.NO. 61 of 2025

Between:
1.Suvarna Patil
2. Vishal Kundalik Pawar .... Petitioners
And
1.Vaka Lakshmi Nageswramma
2.Vaka Srinivasa Rao
3.Yarlagada @ Vaka Sirisha
4.Pramodh Nikkam
5.Hemanth Patra
6.Ashok Malame
7)Modhukur Venu Gopal
8 Gopisetti Jogeswara Rao
9.Varadh Patil.
10.Sankar Ambawade
11. Ajay Dhange
12) Official Reciver ..... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది.04-11-2025 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 ని॥ లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా :04-11-20245.

Sri Chithala Michael
పిటీషనర్ తరఫు అడ్వకేట్
తెనాలి. సెల్ నెం. 9848769420

బ్లీచింగ్ చల్లించండి

ప్రజాశక్తి- తాడేపల్లి

పట్టణంలోని బోటు యార్డు, పుష్కర కాలనీ తదితర ప్రాంతాల్లో వర్షపునీరు తగ్గుముఖం పట్టింది. ఆ ప్రాంతంలో వెంటనే బ్లీచింగ్, ఫినాయిల్, ఎంబీ ఆయిల్ సెల్లించడంతోపాటు పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపరచాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం తాడేపల్లి పట్టణ కార్యదర్శి దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి కోరారు. పనులు కోల్పోయిన పేదలకు నిత్యావసరాలు అందించాలని అధికారులకు కోరారు.

నారాకోడూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చేబ్రోలు

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలలో నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని మండల ప్రధాన ఉపాధ్యా యులు ఎం. ఏడుకొండలు తెలిపారు. ముఖ్య అతిథిగా విద్యాశాఖ అధికారి రాయల సుబ్బారావు హాజరయ్యా రన్నారు. వ్యాసరచనలో ముగ్గురు , డిబేట్లో ముగ్గురు విజేతలు మొత్తం ఆరుగురు విద్యార్థులు, ఫ్రీడమ్ మూమెంట్ అనే అంశంపై క్విజ్ నిర్వహించామన్నారు. విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

ఘంటసాల బయోపిక్ సినిమాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

విజయవాడలో నవంబర్ 2వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు బెంజ్ సర్కిల్ సమీపంలోని ట్రెండ్ సెట్స్‌లో ప్రదర్శించనున్న ఘంటసాల ది గ్రేట్ బయోపిక్ సినిమాను విజయవంతం చేయాలని మంగళగిరి ఆహ్వాన కమిటీ అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి, సభ్యులు పాలెపు మోహన్ రావు గురువారం తెలిపారు. మంగళగిరి పరిసర ప్రాంత ప్రజలు ఘంటసాల బయోపిక్ సినిమాను తిలకించాలని వారు కోరారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలోఎస్ఐ పిజసురేష్, ఏఎస్ఐ జాన్ ఖాన్ గురువారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, 15 సంవత్సరాలు దాటిన బండ్లను నడప రాదని, 18 సంవత్సరాలు నిండని లైసెన్స్ లేని వారు వాహనాలు నడపరాదని, బండి రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించి ఉండాలని, వాహనదారులకు ఈ సందర్భంగా ఎస్ఐ తెలియజేశారు.

నేడు కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు చైర్పర్సన్ తాడిబోయిన రాధిక గురువారం తెలిపారు. సభ్యులు హాజరుకావాలని కోరారు.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫర్ రైల్వేస్ వారి కోర్టులో
ఓ.యస్.నెం.1565/2023 మరియు
ఐ.ఎ.నెం.869/2023

బిట్వీన్:
మెస్సర్స్ సాయి శివ ఫైనాన్స్ ,తరపున మేనేజింగ్ పార్టనర్ కొల్లి సుబ్బారెడ్డి ...వాది(పిటీషనరు)
మరియు
షేక్ జై నబీ మరియు ఇతరులు
... ప్రతివాదులు (రెస్పాండెంట్స్)

టు,
D-3 (R-3) : రెహానా (Reehana), W/o.అల్లాభక్షు (AllaBhakshu), D/o.షేక్ అబ్దుల్ రహీం (లేటు), R/o. C/o.లేటు హాజీ అబ్దుల్ లతీఫ్ సాహెబ్ @ చిట్టీలా బాబ్జీ, 18వ వార్డు, కౌసర్ మజీద్ దగ్గర, పెడన పోస్టు, మచిలీపట్నం జిల్లా.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది మరియు ఐ.ఎ. నెం.869/2023 ఇన్ ఓ.యస్ నెం. 1565/2023 పిటీషనులో 3వ రెస్పాండెంటు,అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు /నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు/నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:21-11-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:21-11-2025

యం.మల్లికార్జున రెడ్డి,
వాది తరపు అడ్వకేట్ ,
2వలైను సీతారామ్ నగర్,
గుంటూరు, సెల్:9440434367

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: TENALI
I.P.No.56 /2025

Between:
Karri Kiran Kumar .....petitioner
And
1. Sanka Raja Prabhakar Rao
2. Tadikonda Mohan Rao
3. Puvvada Sambhasiva Rao
4. G Ramesh
5. Channa Ragava
6. Shaik Kaja
7. Maheswarapu Sambha Siva Rao
8. N.Gandhi
9. B.Vamsi Krishna
10. Tadikonda Balakrishna
11.Chava Ankinudu Prasad
12.Shaik Sharif.
13.Bondalapati Nagaraju
14. Lakkakula Ragava Rao
15.Moturu Geetha Vani
16.B.Sailaja
17.Kundavaram Sukumar
18.Kolluru Vijaya Kumar
19.Naralasettisetty Suresh
20) Official Reciver .... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంత రములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది.10-11-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా :10-11-2025

Sri Chithala Michael
పిటీషనర్ తరఫు అడ్వకేట్
తెనాలి. సెల్ నెం. 9848769420

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన కృష్ణాజిల్లా, విజయవాడ నివాసి లక్కరాజు కృష్ణకిషోర్ నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు అయిన లక్కరాజు కృష్ణకిషోర్ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని, గుంటూరుజిల్లా, తెనాలి పట్టణ కాపురస్తురాలు తాళ్ళూరి (కందాళం) సౌభాగ్యం గారి వద్ద నుండి క్రయమును పొందుటకు ఖరారు పడివున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు గానీ, ఆక్షేపణలుగానీ వున్న యెడల ఈ క్రింది నెంబరులో తెలియజేయ గలరు. (లక్కరాజు కృష్ణకిషోర్ : 9705558294)

షెడ్యూలు : గుంటూరు డి. తెనాలి రి.డి. యిలాకా, తెనాలి మున్సిపల్ టౌన్ సర్వే దాఖలా 7వ వార్డు, 2వ బ్లాక్, టి.ఎస్.నెం. 46 రులో వున్న స్థిరాస్తి వివరములు తూర్పు : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : కోట బద్రీనాథ్ వగైరాలు ఆస్తి హద్దు. పడమర : బోసురోడ్డు అను మున్సిపల్ బజారు హద్దు, ఉత్తరం : కె.చంద్రమోహన్ గారి ఆస్తి కిన్నీ, నా తాలూకు వేరే ఆస్తికిన్నీ మధ్య గల జాయింటు గోడ హద్దు.

ఇట్లు.
జి.వజ్రమ్మ, 7816043445
ఎస్.సుభాష్‌బాబు, 9440663551
న్యాయవాదులు, తెనాలి.

IN THECOURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE:: TENALI
I.P. 62/2025

Between:
Pathan Subhani ...... Petitioner
And
1. Pathan Jameer Khan
2. Chintaluri Venkata Raja Rao
3. Yemuluri Sai
4. Guntur Satish
5. Chamarthi Venkata Ravi Kumar
6. Sk. Karam Thulla
7. T. Thrinadh
8. K. Vijaya Kumar
9. Shaik Khaja
10. Pathan Chan Basha Khan
11. Potti Madhava Rao
12. K.Venkateswara Rao
13. Shaik Shafi
14. Satish Yadav
15. Bhemsani Visal ..... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము 4-11-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 ని॥ లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీకోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా :4-11-2025

T. Prabhakara Rao
పిటీషనర్ తరఫు అడ్వకేట్
తెనాలి. సెల్ నెం. 73969 61972

CHANGE OF NAME

I Bokka Bunny (Old Name) S/o Bokka Suresh, D.No. 20-7-21, Dibbalameedha, Vaddeswaram Village, Tadepalli Mandal, Guntur District, A.P.-522502.
Do here by publish inform that i have changed my name as **BOKKA VIAN** (New name) S/o Bokka Suresh D.No. 20-7-21, Dibbalameedha, Vadde swaram Village, Tadepalli Mandal, Guntur District, A.P.-522502.

CHANGE OF NAME

I NELAPATI. AMARA JOYTHI (Old Name), W/o. NELAPATI SURESH, resident of D.No: 1-16, Edulapalem village, Yanamadala post, Prathipadu mandal Guntur-522019, A.P. I have changed my name as **NELAPATI AMARA JYOTHI** (New Name), W/o. NELAPATI SURESH, Hereafter my name is known as **NELAPATI AMARA JYOTHI** (New Name), **W/o. NELAPATI SURESH**

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
MP No. 196/2025 IN SR No. 320/2025

Between :
Ravipati Nehru Babu, S/o Venkata Swamy, Aged about 62 years, Ex-Chairperson of Pedanandipadu PACS, R/o Palaparru Village, Pedanandipadu Mandal, Guntur District- 522235 And another. - Petitioner
And
R2. The Pedanandipadu Primary Agricultural Credit Society, Its Rep by Its Official Person In-Charge, R/o Pedanandipadu Mandal, Guntur District, Andhra Pradesh- 522529.
R3. Smt. Chakali Swathi, C/o Chakali Ramesh, Aged about 52 Years, R/o D.No 9-71, Nagulapadu village, Pedanandipadu Mandal, Guntur District, Andhra Pradesh-522235.
R4. Sri Vasantha Nageswara Rao, C/o Vasantha Chandaraiah, Aged about 62 Years, R/o D.No 8-38, Nagulapadu village, Pedanandipadu Mandal, Guntur District, Andhra Pradesh-522235.
R5. Smt Konangi Lavanya, C/o Konangi Ravi Kumar, Aged about 48 Years, R/o D.No 8-112, Nagulapadu village, Pedanandipadu Mandal,Guntur District, Andhra Pradesh-522235.
R6. Smt Karri Vijaya, C/o Karri Sirinivasa Rao, Aged about 63 Years, R/o D.No 10-96, Nagulapadu village, Pedanandipadu Mandal,Guntur District, Andhra Pradesh-522235. -Respondents

పై నంబరు గల ఓ.ఎ లో పిటిషనరు అయినటువంటి రవిపాటి నెహ్రూ బాబు అను వారు మిమ్ములను 2, 3, 4, 5, 6 వ ప్రతి వాదులు గా చూపించి పై కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు శ్రీకోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారు సమన్లు పత్రికాముఖంగా జారి చేయమని ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 26-11-2025వ తేదీన ఉదయం 10.30గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారాగానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనిచో పై నంబరుగల అప్పీలును మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 26-11-2025

GANTA PRASAD, B.A., B.L.,
Advocate,
D.NO. 45-18-6/3,
GUNADALA, VIJAYAWADA-4.

సమగ్రంగా నష్ట అంచనాలు : కలెక్టర్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మొంథా తుపాను నష్టంపై పరిహారం నివేదికలు త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. ఈ అంశంపై నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి అధికారులతో గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. తుఫాను బాధితులకు నష్ట పరిహారం అందించడంలో అధికారులు క్షేత్ర స్థాయిలో సమగ్రంగా విచారణ చేయాలని రెవెన్యూ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులకు సూచించారు. ఇళ్లు దెబ్బతిన్నవారి వివరాల్లో తప్పులు రాకుండా చూడాలని, రోడ్లు, కల్వర్టులు, చెరువులు, విద్యుత్, పశువులు, పంటలు ఎంతమేరకు దెబ్బతిన్నాయో సమగ్రంగా వివరాలు సేకరించాలని చెప్పారు.

ఇదిలా ఉండగా మత్స్య శాఖలో అమలవుతున్న పథకాలపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో చర్చించారు. మైనర్ ఇరిగేషన్ చెరువులకు సంబంధించిన మత్స్య సహకార సంఘాలకు కనిష్ట ధరలకు లీజుకు ఇవ్వడం, జిల్లాలోని 3300 ఎకరాల చేపలు, రొయ్యల పెంపకం దారులకు లైసెన్సులు మంజూరు, జిల్లా వ్యాప్తంగా 1500 మందికి మంచి నీటిలో వేటాడే మత్స్యకారులకు లైసెన్సుల జారీ, రూపాయిన్నరకే యూనిట్ విద్యుత్ సరఫరా తదితర అంశాలపై చర్చించారు. తుపాను వల్ల మత్స్యకారుల పడవలకు, వలలకు నష్టం వాటిల్లితే వాటి వివరాలూ సేకరించాలని చెప్పారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా జిల్లాలోని మత్స్యకారులకు వివిధ రాయితీ పథకాలు అందజేస్తున్నామని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.సంజీవరావు వివరించారు.

భూమి మార్కెట్ విలువల సవరణపై సమీక్ష

జిల్లాలో భూముల మార్కెట్ విలువల సవరణ ప్రతిపాదనలు వాస్తవ ధరల ఆధారంగా సిద్ధం చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. ఈ అంశంపై నరసరావుపేటలోని తన కార్యాలయంలో కలెక్టర్ సమీక్షించారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు భూసేకరణ కోసం రైతులకు చెల్లించే పరిహారం మార్కెట్ విలువపైనే ఆధారపడుతుందన్నారు. రైతుల ప్రయోజనాలు, రాష్ట్ర ఆదాయం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డిఆర్ఒ ఏకా మురళి, రిజిస్ట్రార్లు రాంకుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

నిత్యం.. మురుగు అంచున జీవితం..



ప్రజాశక్తి-అమరావతి

చిన్న వర్షం పడినా మురుగు నీరు నిల్వ ఉండి ఇళ్ల నుంచి బయటకు రావాలంటే నరకప్రాయంగా ఉందని నరుకుళ్లపాడు వాసులు ఆవేదన చెందుతున్నారు. గ్రామంలోని గుంటూరు రహదారి వెంబడి మురుగు నీరు ప్రవహించేందుకు కాల్వ లేకపోవడంతో మురుగు నీరు ఎక్కడ పడితే అక్కడ నిల్వ ఉంటోంది. రోజుల తరబడి ఇదే దుస్థితి నెలకొన్నా పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడంతో స్థానికులు దుర్వాసన భరించలేక అవస్థ పడుతున్నారు. దోమలు వ్యాపిస్తుండడంతో రోగాల భయమూ వారిని వెంటాడుతోంది. చిన్నపిల్లలున్నారని, కనీసం వారి ఆరోగ్యం కోసమైనా అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామస్తులు



నిరసన తెలుపుతున్న లేమల్లె గ్రామస్తులు

ప్రజాశక్తి - అమరావతి

తమ ప్రాంతంలో సెల్‌టవర్ నిర్మాణాన్ని మండలంలోని లేమల్లె గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలోని రెండో వార్డులో ఒక వ్యక్తి వద్ద ఎయిర్‌టెల్ సంస్థ స్థలాన్ని లీజుకు తీసుకుని టవర్ నిర్మాణం చేపట్టింది. టవర్ నిర్మాణమైతే తమకు ఆరోగ్య సమస్యలు వస్తాయని స్థానికులు గురువారం ఆందోళనకు దిగారు. వీరికి మద్దతుగా సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు బి.సూరిబాబు మాట్లాడారు. అనుమతులు లేకుండా, ప్రజల ఆమోదం లేకుండా టవర్ నిర్మాణం ఎలా చేపడతారని ప్రశ్నించారు. టవర్ నుండి వచ్చే సిగ్నల్స్ ద్వారా స్థానిక ప్రజలతోపాటు ముఖ్యంగా గర్భిణులు పుట్టబోయే పిల్లలు కూడా జబ్బులబారిన పడే అవకాశం ఉందని, పుట్టే పిల్లలు వైకల్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. గ్రామానికి దూరంగా టవర్‌ను ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే నిర్మాణాన్ని అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఈ మేరకు కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అనుమతులు మంజూరు చేయొద్దని ప్రజలు ఇప్పటికే తహశీల్దార్‌కు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో స్థానికులు కె.రమేష్, షేక్ మొగల్స్, సైదావలి, బి.అశోక్, డి.శ్రీను, కె.వెంకటేశ్వరరావు, బి.లక్ష్మి, షేక్ శ్రీను పాల్గొన్నారు.

కులాల మధ్య చిచ్చు పెడుతున్న జగన్ : కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. సత్తెనపల్లి రఘురాం నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. శ్మశానాల దగ్గర కూర్చుని శవరాజకీలు చేస్తున్నాడని, రాష్ట్రంలో ఏచిన్న సంఘటన జరిగినా దానికి కుల రంగు పులిమి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాడని జగన్‌పై ధ్వజమెత్తారు. కాపు, కమ్మ కులాల మధ్య చిచ్చు పెట్టి ఎన్‌డిఎ కూటమిని విచ్ఛిన్నం చేయడానికి జగన్ తీవ్రంగా యత్నిస్తున్నా రన్నారు. మొంథా తుపాను కారణంగా డ్రెయినేజీ కాల్వలు పూడికతీసి శుభ్రం చేయటంతో లోతట్టు ప్రాంతాలు ముంపు బారిన పడలేదన్నారు. దీనికి సహకరి ంచిన అధికారులకు ధన్యవాదాలు చెప్పారు. సమావేశంలో టిడిపి నాయకులు డి.నాగేశ్వరావు, సిహెచ్.శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, పట్టణ కార్యదర్శి జాన్‌బాబు, ముప్పాళ్ల మండల అధ్యక్షులు బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



వివరాలు సేకరిస్తున్న హౌసింగ్ ఏఈ మరియదాసు

కూలిన ఇళ్లపై వివరాల సేకరణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : మొంథా తుఫాన్ కారణంగా పట్టణ, మండల పరిధిలో పడిపోయిన ఇళ్ల వివరాలను హౌసింగ్, రెవెన్యూ అధికారులు గురువారం సేకరించారు. మాచర్ల పట్టణం, మండల పరిధిలోని విజయపురిసౌత్, జమ్మలమడక, కంభంపాడు, రాయవరం గ్రామాల్లో హౌసింగ్ ఏఈ మరియదాసు పర్యటించారు. విజయపురిసౌత్‌లో 3, కంభంపాడులో ఒకటి, రాయవరంలో రెండు, జమ్మలమడకలో ఒకటి, మొత్తం ఏడు ఇళ్లు పడిపోయాయని, ఈ వివరాలను ఉన్నతాధికారులను పంపుతామని ఏఈ మరియదాసు తెలిపారు.



నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : క్లాస్ ఫోర్ ఉద్యోగులను చిత్తూరు డివిజన్ జాయింట్ కమిషనర్ అసభ్య పదజాలంతో దూషించారని స్థానిక కమర్షియల్ టాక్స్ కార్యాలయం వద్ద ఉద్యోగులు గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఏపీ సిటీ సర్వీసెస్ గుంటూరు-2 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.చాణిక్య మాట్లాడారు.

హిందీలో శశికాంత్ ప్రతిభ



ప్రజాశక్తి - గురజాల : దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే హిందీ పరీక్షల్లో గురజాలకు చెందిన మాలపాటి శశికాంత్ ప్రతిభను కనబరుస్తున్నాడు. దాచేపల్లిలోని స్కాలర్స్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతూ గురజాలలోని తాజూన్ హిందీ కోచింగ్ సెంటరులో హిందీ పరీక్షలకు శశికాంత్ సిద్ధమవుతున్నాడు. కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఎం.రవికుమార్, ఎస్‌కె తాజూన్ శిక్షణిస్తున్నారు. ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష, ప్రవేశిక, విశారద పూర్వార్ధ, ప్రవీణ పూర్వార్ధ, ప్రవీణ ఉత్తరార్ధ, పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు.



ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం : జీవీ

ప్రజాశక్తి-ఈపూరు

మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని కొచ్చర్ల సమీపంలో దెబ్బతిన్న వరి పొలాలను గురువారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అప్రమత్తతో ప్రాణ, ఆస్తి, పంట నష్టం తగ్గిందన్నారు. పల్నాడు జిల్లాలో సుమారు 50 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను యాప్‌లో నమోదు చేస్తామని చెప్పారు. ఈ-క్రాప్ నమోదుకు ముందే పంటలు దెబ్బ తినటం బాధాకరమని, రెండు ఒకే సమయంలో నమోదు చేసేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ-క్రాప్ పెండింగ్‌లో ఉన్న రైతులు ఆందోళన చెందవద్దని, 5 నుంచి 10 శాతం మంది రైతులే పెండింగ్‌లో ఉన్నారని చెప్పారు. రైతు నిశంకరరావు పిచ్చయ్య పొలాన్ని జీవీ ఆంజనేయులు ఈ-క్రాప్‌లో నమోదు చేశారు. పంటలను పరిశీలించేందుకు శాస్త్రవేత్తలు వచ్చారని, వారి సూచనలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ డీన్ సిహెచ్ శ్రీనివాసరావు, ఏరువాక కో-ఆర్డినేటర్ ఎం.నగేష్, ప్రధాన శాస్త్రవేత్త పీవీ సత్య గోపాల్, వినుకొండ ఏడిఏ సిహెచ్ రవికుమార్, ఏఓ ఆర్.రామారావు, జనసేన నాయకులు ఎం.శ్రీనివాసరావు, కె.నాగశ్రీను, టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, సొసైటి డైరెక్టర్ అయినాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గరిష్ట స్థాయికి సాగర్ జలాశయ నీటిమట్టం



ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. దీనితో గురువారం ఉదయం 20 గేట్ల ద్వారా కొనసాగిన వరద ప్రవాహం మధ్యాహ్నానికి తగ్గుముఖం పట్టడంతో ఒక్కొక్క గేట్లను తగ్గించుకుంటు మొత్తం గేట్లను మూసివేశారు. సాయంత్రానికి మళ్లీ వరద ప్రవాహం పెరగటంతో జలాశయం 14 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,13,400 క్యూసెక్కుల నీటివిడుదల కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయం ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 1,46,854 క్యూసెక్కుల వరద నీరు సాగర్ జలాశయానికి వచ్చి చేరుతుంది. దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 590 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,454 క్యూసెక్కుల నీటిని, కుడి, ఎడమ కాల్వల ద్వారా, ఎస్.ఎల్.బి.సి ద్వారా, లోలెవల్ కెనాల్ ద్వారా నీటివిడుదల కొనసాగడం లేదు, రిజర్వాయర్ నుండి మొత్తం 1,46,854 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

విద్యుదుత్పత్తి నిలిపివేత

ప్రజాశక్తి - రెంటచింతల

సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు బుధవారం రాత్రి 10 గంటల నుంచి 2 లక్షల 23 వేల క్యూసెక్కుల వరదనీరు రావడంతో విద్యుదుత్పత్తిని నిలిపి వేసినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజులు తెలిపారు. ప్రాజెక్టుకున్న 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 5 గేట్లను 2 మీటర్ల వరకు ఎత్తి 41200 క్యూసెక్కులు, టేల్ రేస్ ఛానల్ ద్వారా 8500 క్యూసెక్కులు మొత్తంగా 49700 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. ఎగువనున్న సాగర్, ఎత్తిపోతల, హాలియా వాగుల నుంచి 49000 క్యూసెక్కుల నీరు వస్తోందన్నారు. రిజర్వాయర్‌లో 75.50 మీటర్ల మేర నీరుండగా ఇది 7.080 టీఎంసీలకు సమానమని చెప్పారు. బుధవారం రాత్రి 10 గంటల వరకు 0.9556 ఎంయూల విద్యుత్ తయారవగా ఇప్పటి వరకు 62.3535 ఎంయూల విద్యుదుత్పత్తి చేసినట్లు తెలిపారు.

పంట నష్టం అంచనా వేసి రైతుల్ని ఆదుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు - విస్తృతంగా పర్యటించిన సిపిఎం, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు



ఉల్లి పొలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు తదితరులు



పెదనందిపాడులో నీటమునిగిన పంట పొలాన్ని పరిశీలిస్తున్న పాశం రామారావు తదితరులు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఇటీవల వచ్చిన తుపాన్ వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు పెను నష్టం చోటుచేసుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు ఆవేదన వెలబుచ్చారు. రాజధానిలోని ఉండవల్లి, పెనుమాక గ్రామాల్లో గురువారం సిపిఎం బృందంతో కలిసి ఆయన పర్యటించారు. పంట నష్టం గురించి వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. తీవ్రంగా ప్రభావితమైన అరటి, ఉల్లి పంటలను స్వయంగా దెబ్బతిన్న పంట భూమిలోకి దిగి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సుమారుగా పైన పేర్కొన్న రెండు గ్రామాల్లోని 1000 ఎకరాలలో తుపాను వల్ల పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. నేటికీ పంట భూములు నీళ్లలోనే నానుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉల్లి పంట మొత్తం తెగులు సోకి పనికిరాకుండా పోయిందని , కోతకు వచ్చిన అరటి గెలలు కూడా నేల వాలే అని తెలిపారు. ప్రజలకు ముందస్తు హెచ్చరికలు చేయటంతో పాటు పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయటాన్ని అభినందిస్తూనే, రైతుల పంటలను కాపాడటంలో విఫలమయ్యారని విమర్శించారు.ముఖ్యమంత్రి ఇంటికి కూత వేటు దూరంలో ఉన్న పాడైన పంట పొలాలు ఎందుకు సందర్శించలేదని ప్రశ్నించారు. కనీసం ఇంతవరకు వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. పంట పొలాల్లో నీరు తగ్గిన తర్వాత వచ్చిన అధికారులు కు నష్టం అంచనాలు స్పష్టంగా ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. తర్వాత తీరిగ్గా వచ్చిన కేంద్ర బృందాలు కూడా చేసేది ఏమీ ఉండదన్నారు. అధికారులను వెంటనే కదిలించి, పంట నష్టపరిహారం అంచనాలను వేయించడంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు మంత్రి నారా లోకేషచొరవజూపాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన వారిలో ఎక్కువ శాతం కౌలు రైతులేనని, ముందస్తు కౌలు చెల్లించి తుపాన్ వల్ల పంట పొలాలు దెబ్బ తినడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారాన్ని అందించే విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదని, వెంటనే వ్యవసాయ అధికారులను పంపించి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని బాబురావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, కొర్రపోలు జగదీశ్వర్ రెడ్డి, ఈమని రామారావు, ఆర్ వి రాఘవయ్య, కె రామకృష్ణ, ఎస్.కె పి రు సాహెబ్, టి బకి రెడ్డి, పి గాంధీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు, కాకుమాను మండలాలలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన పత్తి, మిరప, వరి పంటలను సిపిఎం, రైతు సంఘాల నాయకులు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ పెదనందిపాడు మండలంలో పత్తి, మిరప పంటలు పూర్తిగా నీట మునిగాయని తెలిపారు. పత్తి పంటకు కౌలు కాకుండా ఎకరానికి రూ.20,000 నుండి 25,000 రూపాయలు, మిరప పంటకు ఎకరాకు 40,000 రూపాయలు పెట్టుబడి పెట్టినట్లు రైతులు తెలిపారని పేర్కొన్నారు.ఈ పెట్టుబడి మొత్తం నష్టపోయామని రైతులు తెలిపారన్నారు. కాకుమానులో వరి ప్రధానంగా సాగు చేసారని కౌలు కాకుండా 20,000 రూపాయల వరకు ఖర్చు పెట్టారని, భారీ వర్షాలతో దిగుబడి తీవ్రంగా తగ్గుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారుల చేత నష్టపరిహారం అంచనా వేయించి పరిహారం అందించాలని కోరారు. మండలంలో నక్క వాగు, మేకల వాగు పొంగడంతో కొప్పర్రు, అన్నపర్రు, వరగాని గ్రామాలలో పంటలు, లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురి అయ్యాయని తెలిపారు. నల్లమడ వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని కొండపాటూరు, అప్పాపురం గ్రామాల మధ్య నల్లమడ వాగుకు గండిపడి 1,000 ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపట్టాలని సిపిఎం, రైతు సంఘాల నాయకులు ఎప్పటినుంచో ఆందోళన చేస్తున్నాయని తెలిపారు. వెంటనే నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపట్టి ముంపు బారి నుండి కాపాడాలని కోరారు. నక్క వాగు, మేకల వాగు లలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టి నీటి పారుదల సక్రమంగా ప్రవహించేటట్లు చూడాలన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందించాలని కోరారు. వడ్డీ రాయితీతో బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకటసుబ్బారావు, కన్నెగంటి చంద్రరావు, పసుపులేటి శేషగిరిరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తాడికొండ : భారీ వర్షాలు వల్ల రైతులు పండించిన పంటలు దెబ్బతిన్నాయని పాడైపోయిన పంటలకు నష్టపరిహారాల నమోదులో అర్హులైన రైతులను, కౌలు రైతులను గుర్తించి పరిహారం తక్షణమే చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండలంలోని తాడికొండ,నిడుముక్కల, మోతడక గ్రామాలలో పంట నష్టపోయిన రైతులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పత్తి, మినుము,జుట్, మొద లగు పండించినట్లు, పండిం చిన పంటలు చేతికొచ్చే సమయానికి మొంథా తుఫాను ప్రభావం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన అన్ని పంటలకు నష్ట పరిహారం అందించి రైతును



తాడికొండలో పత్తిపొలాన్ని పరిశీలిస్తున్న అజయ్‌కుమార్ తదితరులు

ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమ ంలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, బాణావత్ భద్రయ్య,జోషి రైతులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - పెదకాకాని



తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో గురువారం తాహశీల్దార్ కృష్ణ కాంత్ కు మెమోరండం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలు వల్ల మినుము,పెసర, మిరప, వరి పొలాలు బాగా దెబ్బతిన్నాయని అధికారులు తక్షణమే స్పందించి పంట నష్టం అంచనావేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సంకురి నీలాంబరం ఎస్ సాంబయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి



నేలవాలిన అరటి పంటను పరిశీలిస్తున్న జొన్నా శివశంకర్ తదితరులు

తాడేపల్లి పట్టణంలోని 40 అడుగులు రోడ్లో ఇటీవల వచ్చిన తుఫాను నష్టపో యిన రైతులు అరటి పొలాలను రైతు సంఘం నాయకులు గురువారం పర్యటిం చారు. నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం వెంటనే అధికారులను క్షేత్రస్థా యిలోకి పంపి, నష్టం అంచనాలను రూపొందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివ శంకర్, నాయకులు డి వెంకట్ రెడ్డి, ఎం శ్రీనివాస్ రెడ్డి, డి.వి భాస్కర్ రెడ్డి, బి గోపాల్ రెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామంలో చెన్నకేశ నగర్ లో వ్యవసాయ కూలీలు పేదలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి. బాలరాజు సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీనివాసరావు మాట్లాడారు. వ్యవసాయ కూలీలు పేదలు గత వారం పది రోజులుగా వర్షాలు కారణంగా పనులు లేక తీసుకున్న అప్పులు చెల్లించలేక కుటుంబ పోషణ జరగక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తుపాను కారణంగా పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి ప్రభుత్వం పేదలకి సహాయం అందిస్తుంది ఆ అందిస్తున్న సహాయాన్ని పునరావాస, కేంద్రాల్లో రానివారు ఉన్నారని వారికి కూడా ప్రభుత్వం సహాయం అందించాలన్నారు. వ్యవసాయ కార్మికులకి 20 వేల రూపాయలు ప్రభుత్వం,సహాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఏ మల్లేశ్వరి ఏ కృష్ణ నాయక్ లక్ష్మీ తిరుపతమ్మ బాలకోటేశ్వరావు రాములమ్మ పార్వతి వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.



మధుమేహంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్న మధుమేహం నిరోధంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ అన్నారు. గురువారం బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో ఎస్‌హెచ్ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నవంబర్‌నెల 'మధుమేహం నిరోధక మాసం' సందర్భంగా ప్రచురించిన మధుమేహం- కారణాలు -లక్షణాలు -నిర్ధారణ పరీక్షలు - చికిత్స విధానాలు -నిరోధక మార్గాలు తదితర అంశాలపైన, అదే విధంగా నవంబర్ నెలలో ఎస్‌హెచ్ఓలో నిర్వహించే స్పెషలిస్టుల ఉచిత వైద్యశిబిరాలు, శాస్త్రీయ అవగాహన సభల సమాచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎస్‌హెచ్ఓ అధ్యక్షులు డాక్టర్ సేవాకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రమణ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం, భారతదేశంలో మన రెండు తెలుగు రాష్ట్రాలు మధుమేహ బాధితుల రాజధానిగా మారుతున్నాయని అన్నారు. మధుమేహం ఒక మల్టీ సిస్టమిక్ డిసీస్ అని, నిర్లక్ష్యం చేస్తే శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం చూపుతుందన్నారు. మధుమేహం తీవ్ర చాలా ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు దారితీస్తాయన్నారు. మధుమేహం బారినపడిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకొని, వైద్యుని సలహా మేరకు మందులు వాడుకోవాలన్నారు.మధుమేహంపై చైతన్య కార్యక్రమాలు, అతి తక్కువ ఖర్చుకి అన్ని రకాల పరీక్షలు ఎస్‌హెచ్ఓ అందుబాటులోకి తేవటం అభినందనీయం అన్నారు. డాక్టర్ టి.సేవాకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 30వ తేదీ వరకు అత్యంత తక్కువ ఖర్చుకే పూర్తి వైద్య పరీక్ష, డయాబెటిక్ ప్రొఫైల్ పరీక్షలు అందిస్తున్నామన్నారు.ఈ ప్రొఫైల్లో విటమిన్ డి ,విటమిన్ బి12 ,ఐరన్ ,కిడ్నీ, లివర్, లిపిడ్ ,థైరాయిడ్ ,హెచ్ బి ఎ1సి వంటి ప్రధాన పరీక్షలతో పాటు మొత్తం 86 పరీక్షలు ఉంటాయన్నారు.కావున ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నారై వైద్యులు డాక్టర్ రాజా, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి.ధనుంజయరెడ్డి, ఎస్‌హెచ్ఓ. మేనేజర్ పి.నిర్మలరాణి, జి.వి.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు



నల్లమడ వాగు కట్టమీద నివసిస్తున్న పేదలకు సిపిఎం పరామర్శ

ప్రజాశక్తి - పెదనందిపాడు

మొంథా తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలతో పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు తిరిగి వచ్చిన నల్లమడ వాగు కట్టమీద నివసిస్తున్న కుటుంబాల వారిని గురువారం సిపిఎం నాయకులు పరామర్శించారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ పెదనందిపాడు వంతెన వద్ద నల్లమడ వాగు కట్టమీద 40 కుటుంబాల వారు, 25 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారని, భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు నివాస గహాల లోకి నీరు చేరి వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వరదలు వచ్చినప్పుడు తాత్కాలికంగా పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు కానీ, వారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నివసిస్తున్న వారిలో సగం మందికి ఇళ్ల స్థలాలు గత ప్రభుత్వంలో ఇచ్చారని, మిగతా వారికి ఇవ్వలేదని తెలిపారు. ఇచ్చిన స్థలాలలో మౌలిక వసతులు కల్పన లేదని, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం వాగు కట్టమీద నివసిస్తున్న కుటుంబాల వారికి వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయించి, ఇల్లు నిర్మించాలని కోరారు. పునరావాస కేంద్రాలలో ఉన్న కుటుంబాల వారికి ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం కుటుంబానికి 3,000 రూపాయల ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, పసుపులేటి శేషగిరిరావు, కన్నెగంటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



వరదనీటిలో శ్మశానం

శ్మశానాన్ని చుట్టుముట్టిన వరద

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఎఎంజి దగ్గర్లో జాతీయ రహదారి పక్కన పాత టెలిఫోన్ ఎక్చేంజ్ ఎదురుగా ఉన్న శ్మశానాన్ని వరద నీరు చుట్టుముట్టింది. గురువారం నాడు కూడా మోకాలు లోతున నీరు నిలిచి ఉంది. ఈ నీరు బయటకు వెళ్లే మార్గం లేక సమాధు లన్నీ మునిగిపోయాయి. దీంతో అంత్య క్రియలకు తీవ్ర ఇబ్బంది పడతామని స్థానికులు వాపోతున్నారు. మునిసిపల్ ఉన్నతాధికారులు ఈ విషయమై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



విద్యార్థినులకు వివరిస్తున్న ఎస్ఐ అనంతకృష్ణ

మాచర్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

ప్రజాశక్తి - మాచర్ల

పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు పట్టణ ఎస్ఐ అనంతకృష్ణ పోలీసుల విధుల గురించి, నేరాలు అరికట్టడం, శాంతి భద్రతలను కాపాడడంలో తీసుకునే చర్యలపై వివరించారు. స్టేషన్‌లోని పలు విభాగాలు, నిర్వహణ, ప్రతి విభాగాన్ని విద్యార్థులకు చూపిస్తూ వాటి పని తీరును వివరించారు. అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన నంబర్లు, సోషల్ మీడియా, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు రాలు ఆయేషా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

బోరు నుండి ఉబికి వస్తోన్న నీరు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్



పట్టణంలోని నెహ్రూనగర్‌లో మోటర్ ఆన్ చేయకుండానే బోరు నుండి నీరు ఉబికి వస్తోంది. నెహ్రూ నగర్ ఒకటవ లైను ఆంజనేయస్వామి గుడి ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి స్వీట్స్ అండ్ డ్రైఫ్రూట్స్ షాపులో మోటార్ ఆన్ చేయకుండానే కేసింగ్ పైనుంచి నీళ్లు దానంతట అవే వస్తున్నాయి. ఉదయం నుంచి నీళ్లు వస్తూ సాయంత్రం నాటికి నీటి ధార పెరిగింది. మోటారు అండర్ గ్రౌండ్ లో ఉండటం, చంద్రవంక వాగు దగ్గరగా ఉండటం వల్ల ఈ నీటి దారవస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. తుఫాన్ కారణంగా చంద్రవంకకు భారీ స్థాయిలో వరద వచ్చింది. దాంతో భూగర్భ జలాలు పెరిగాయి. 300 అడుగులు లోతున బోరు వేసి, విద్యుత్ మోటార్ వేస్తే కానీ నీరు రాని ప్రాంతంలో, విద్యుత్ మోటార్ వేయకుండానే నీరు ఉబికి రావటం పట్ల స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

నేడు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రైతులను కోలుకోలేని దెబ్బతీసిన మొంథా : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ప్రజాశక్తి - నాదెండ్ల



పత్తి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

మొంథా పెను విపత్తుతో రాష్ట్ర రైతాంగం కోలుకోలేని విధంగా నష్టపోయిందని, సమస్యను గుర్తించి, మానవవతా దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆదుకుంటేనే రాష్ట్రంలో సాగు బాగుపడుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన నియోజకవర్గంలో నీటమునిగిన పంట పొలాలను పరిశీలించి, అన్నదాతలతో మాట్లాడి వారి బాధలు తెలుసుకున్నారు. చిలకలూరిపేట మండలం కోమటినేనివారిపాలెం, నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం, ఇర్లపాడు గ్రామాల్లో వరదపాలైన పైర్లను పరిశీలించారు. అనంతరం అమీన్ సాహెబ్ పాలెంలో తుపాను బాధితులకు ఒక్కొక్కరికి రూ.3వేల విలువైన బియ్యం, నిత్యావసరాలు అందించి మీడియాతో మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడిలో సగం అందిస్తేనే రైతులు కోలుకుంటారు..

రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుపానుతో నష్టపోయిన రైతాంగాన్ని కేంద్రమే ఆదుకోవాలని, పెట్టిన పెట్టుబడిలో సగమైనా రైతుకు అందిస్తేనే వ్యవసాయం నిలుస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. రైతులు మరలా సాగుదిశగా ఆలోచనచేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు కేంద్రాన్ని సంప్రదించి అన్నదాతలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

పొలాలు. జనావాసాలను ముంచేసిన వరద

మొంథా ప్రభావం రైతులకు కన్నీళ్లు మిగిల్చిందని, ఆరుగాలం శ్రమించిన అన్నదాతను తుపాను ఈ విధంగా దెబ్బతీయడం బాధాకరమని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా 22 సెం.మీ వర్షపాతం నమోదైందని, దాంతో వరద నీటి ప్రవాహం పొలాలు, జనావాసాల్ని ముంచేసిందన్నారు. ప్రధాన వాగులైన కుప్పగంజి, ఓగేరులో పూడిక, తూటికాడ, గుర్రపుడెక్క అడ్డుగా ఉండటంతో వరదనీటికి అడ్డంకి ఏర్పడి ప్రజలకు, పంటలకు నష్టం చేకూర్చిందన్నారు. పొలాల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, తేళ్ల సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, టీడీపీ నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, గట్టినేని రమేష్, మాలెంపాటి ఉమా, గుర్రం ఉపేంద్ర, రామాంజీ, నాగేశ్వరరావు, హనుమంతు, తహశీల్దార్ కుటుంబరావు, అగ్రికల్చర్ అధికారులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

పొలాల పరిశీలించిన వ్యవసాయాధికారి

ప్రజాశక్తి - కారంపూడి

మండలంలోని పలు గ్రామాల్లో వరి పొలాలను మండల వ్యవసాయం అధికారి పోట్ల నరసింహారావు, తహశీల్దార్ వెంకటేశ్వర్లునాయక్ గురువారం పరిశీలించారు. అన్ని గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల సిబ్బంది నష్టపోయిన పంట పొలాలను పరిశీలిస్తుందని తెలియజేశారు. రైతులకు తగు సూచనలు ఇచ్చినారు. వాలిన దుబ్బులను తాడులతో కలిపి కట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రెవెన్యూ సిబ్బంది నాయకులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటన

ప్రజాశక్తి - అమరావతి

మండల పరిధిలో ఉన్న ఉంగుటూరు ,పెదమద్దూరు, చావపాడు గ్రామాలలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పంట బీమా అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం పెద్దమద్దూరు గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంప్ వరద బాధితులను పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డానియేలు, ఎంపీడీవో శివ పార్వతి, తెదేపా నేతలు రాజా, జానీ ,బ్రహ్మయ్య, జగదీష్, అనిల్, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

మిరప దెబ్బతినకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - వినుకొండ

మెంథా తుపాను ప్రభావంతో మిరప పంట దెబ్బ తినకుండా రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని పల్నాడు జిల్లా ఉద్యాన అధికారి ఐ. వెంకట్రావు రైతులకు సూచించారు. తుపాను కారణంగా వర్షం నీరు నిలిచి దెబ్బతిన్న మిరప పంటను గురువారం ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు వినుకొండ మండలం నందు నరగాయపాలెం, కొత్తపాలెం మరియు నూజెండ్ల మండలం నందు వి. అప్పాపురం, మారేళ్ళ వారి పాలెం గ్రామాల్లో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకట్రావు రైతులతో మాట్లాడుతూ మెంథా తుఫాను యొక్క ప్రభావం వలన మిరప పంటల యందు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. మారేళ్ళ వారి పాలెం గ్రామంలో ప్రకృతి సేద్యం విధానంలో సాగు చేస్తున్న మిరప పంటను పరిశీలించారు. అధిక వర్షాలకు ప్రకృతి సేద్యంలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకి వివరించారు. డాక్టర్ బి. నాగేంద్ర రెడ్డి, షేక్. నబి రసూల్, ఉద్యాన అధికారి, వినుకొండ, గ్రామ ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



మిరప పంటను పరిశీలిస్తున్న అధికారులు

ప్రకృతి వ్యవసాయ పంటల పరిశీలన

ప్రజాశక్తి-ఈపూరు

మొంథా తుఫాన్ నేపథ్యంలో మండల కేంద్రం ఈపూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగుచేసిన వరి, మిరప పంటలను జిల్లా శిక్షకులు సైదయ్య గురువారం పరిశీలించారు. వరి, మిరప పంటలో బ్యాక్టీరియా శిలీంద్రాలకు సంబంధించిన తెగుళ్ల ఉధఅతి నివారణకు పుల్లటి మజ్జిగ ఎకరానికి ఆరు లీటర్లు లేదా పేడా మూత్రం ఇంగువ ద్రావణం ఎకరానికి 10 లీటర్లు 100 లీటర్ల నీటికి కలిపి పంట పూర్తిగా తడిచే విధంగా పిచికారి చేయాలని, అలాగే ద్రవ జీవామఅతం ఎకరానికి 50 లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ మాస్టర్ ట్రైనర్ తిరుపతిరావు, భాస్కరరావు,ప్రకాష్ రావు ఆంజనేయులు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



పత్తిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

గుడిపూడిలో శాస్త్రవేత్తల బృందం పర్యటన

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం గుడిపూడి లో శాస్త్రవేత్తల బఅందం గురువారం పర్యటించారు.లాంఫాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు డాక్టరః వి.మనోజ్ కుమార్, డాక్టర్ సిహెచ్. నాగజ్యోతి, డాక్టర్ ఎల్. రాజేష్ చౌదరి లు పత్తి పొలాలను పరిశీలించారు. అధిక తేమ వలన మొక్కలు భూమి నుండి పోషకాలు గ్రహించలేవు. అటువంటి పరిస్థితులలో మొక్కలు ఎండిపోవడం, వడలడం, ఎర్రబారటం జరుగుతుంది. దీని నివారణకు మందులు పిచికారీ చేయాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి గ్రామ రైతులు మేడూరి రవీంద్ర బాబు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పొలాల్లో తేమ లేకుండా చూసుకోవాలి

ప్రజాశక్తి - అమరావతి

తుఫానుకు దెబ్బతిన్న పంట పొలాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా తేమ లేకుండా చూసుకోవాలని లాంఫామ్ శాస్త్రవేత్తలు సూచించారు. గురువారం మండల పరిధిలోని పెదమద్దూరు నరుకులపాడు లో దెబ్బతిన్న పత్తి మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మనోజ్ కుమార్, నాగజ్యోతి, రాజేష్ చౌదరి, ఏవో అహ్మద్, నరుకులపాడు పిఏసిఎస్ అధ్యక్షులు భాష్యం జగదీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ముందుచూపుతో నష్టతీవ్రత తగ్గింది

ప్రజాశక్తి - మాచర్ల

సిఎం చంద్రబాబు ముందు చూపుతో తీసుకున్న చర్యలతో మోంథా తుపాను వల్ల జరిగే భారీ నష్ట తీవ్రతను నివారించగలిగారని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఐదు రోజులుగా తుఫాను పరిస్థితులను సమీక్షిస్తూ అధికారులను ప్రజలను అనుక్షణం అప్రమత్తం చేశారన్నారు. మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కూడా అధికారులను అప్రమత్తం చేసి ఏటువంటి నష్టం జరగకుండా చేశారని తెలిపారు. సమావేశంలో తిక్క కొండలు, బొట్టు కోటేశ్వరరావు, పిన్నంశెట్టి కృష్ణ, రఫీ, స్వామి, కొత్తపల్లి ప్రవీణ్, బ్రహ్మం, భవాని బాయ్, దుబ్బాకుల ప్రసాద్ రావు, షేక్ మస్తాన్ రావు, బొడ్డు ఈశ్వరయ్య బిజెపి నాయకులు, శివ, చెన్న అంజి పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న దారునాయక్

రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మొంథా తుఫానుతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.దారు నాయక్ అన్నారు. గురువారం మాచర్ల మండలం కొత్తపల్లి లో భారీ వర్షాలకు నీట మునిగిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం దారు నాయక్ మాట్లాడుతూ తుఫానుతో పంటలను కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ముందస్తు ప్రణాళికతో సిఎం చంద్రబాబు నాయుడు తుపాను నష్టాన్ని తగ్గించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, ముడావత్ శ్రీను నాయక్, కాలే లూర్దు, ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్, రాంసింగ్ నాయక్, బాలు నాయక్, జీవల శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఆరువేల హెక్టార్లలో పంట నష్టం

తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి, జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - తెనాలి

తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటపొలాలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గురువారం పరిశీలించారు. మండలంలోని పెదరావూరు తదితర ప్రాంతాలలో పర్యటించిన మంత్రి రైతులతో మాట్లాడారు. తుఫాను ప్రభావంతో తొలుత ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రస్తుతం పంటలను పరిశీలించి రైతులను ఆదుకుంటామన్నారు. తెనాలి నియోజకవర్గంలో 6వేల హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. కొనుగోలులో సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. బిపిటిలు, స్వర్ణ మసూరి విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఉపయోగిస్తామన్నారు. ఈ క్రాప్ నమోదు చేసిన ప్రతి కౌలు రైతుకి పంట నష్టపరిహారం అందిస్తామన్నారు. ఆయన వెంట సబ్‌కలెక్టర్ సంజన సింహ, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, ఇన్‌చార్జి ఎడిఎ ఆర్.విజయ్ బాబు, ఎఓ సుధీర్ బాబు ఉన్నారు.




రైతులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, పడిపోయిన వరి పైరు

మినుము పంట నష్టం

ప్రజాశక్తి - పెదకాకాని

తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మండలంలో మినుము పంటకు భారీ నష్టం కలిగిందని వ్యవసాయ శాఖ అధికారి కె.రమణ కుమార్ తెలిపారు. ఇరిగేషన్ శాఖ ఏఈఈ చందనతో కలిసి గురువారం మండలంలోని పలు గ్రామాలలోని పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రమణకుమార్ మాట్లాడుతూ పెదకాకాని మండలం మొత్తంలో 1050 ఎకరం మినుము సాగు చేయగా సుమారు 1000 ఎకరాలలో మినుము పంట ముంపుకు గురైనట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెండ్యాల శ్రీకాంత్, ఉల్లం శ్రీనివాసరావు, నన్నపునేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ..

తుపాను బాధితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పెదకాకాని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ అన్నారు. తుఫాను ప్రభావ ప్రాంత ప్రజలకు బియ్యం, నిత్యావసరాలను తహశీల్దార్ పి.కృష్ణకాంత్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మైనారిటీ సెల్ నాయకులు మోసిన్, పెదకాకాని సొసైటీ చైర్మన్ ఎం.జయరామిరెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసి చెక్కు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి 30వ వార్డుకి చెందిన కుర్ర మురళీకృష్ణకి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4,00,000/- విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) మంజూరు పత్రాన్ని బాధితుని ఇంటికి వెళ్ళి టిడిపి నాయకులు గురువారం అందజేశారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 30 వ వార్డు టీడీపీ అధ్యక్షులు భైరబోయిన శివశంకర్, పట్టణ టీడీపీ కార్యదర్శి భైరబోయిన శ్రీనివాసరావు, కాకర్ల సుబ్బారావు, కుర్ర బాబు, మోడీ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

పేదలను కన్నబిడ్డలుగా చూసుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పేదలను కన్నా బిడ్డలుగా చూసుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలోని కోయవారి పాలెంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న తుఫాన్ బాధితులకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు. నగదు బ్యాంక్ అకౌంట్‌లో జమ అవుతాయని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి నాయకులు, అధికారుకు కలిసి తుఫాన్‌ని సమర్థవంతంగా ఎదుర్కొన్నారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత, విఆర్ఓ రాణి. తెలుగు రాష్ట్రా మీడియా కో ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వంరావు, రాష్ట్ర బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కాసు పెంట రెడ్డి, జనసేన ఇన్‌చార్జి కె. నాగేశ్వరావు, భాగ్యరావు, నాగ మల్లేశ్వరరావు, సుబ్బారావు, చౌదరి బాబు, బసవబాబు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - కొల్లిపర

కూటమి ప్రభుత్వము రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం మండలంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. తొలుత తూములూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులకు 3000 రూపాయల నగదు 25 కిలోల బియ్యం నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం హనుమాన్ పాలెం గ్రామాల రైతులతో మమేకమై తుఫాను వలన జరిగిన పంట నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం అంచనాలు తయారు చేసి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, తహశీల్దార్ సిద్ధార్థ, కూటమి నాయకులు నారాయణరెడ్డి భీమవరపు కిషోర్ రెడ్డి, కట్టా శ్రీహరి రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు : ఎంపీడీవో

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రజలు వ్యాధుల బారిన పడకుండా, వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయితీలపై ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.ఊహారాణి చెప్పారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గురువారం డిప్యూటీ ఎంపీడీవో, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్, ఎంసిఓ, ఎస్‌బిఎంలను కలుపుకొని పాత రెడ్డిపాలెం,కొత్త రెడ్డిపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఎంపీడవో మాట్లాడుతూ తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. వర్షపు నీటితో రోడ్లపైకి కొట్టుకొచ్చిన పేరుకు పోయిన చెత్త వ్యర్థాలను గ్రామాల్లో ప్రత్యేక కార్యక్ర మంగా పెట్టుకొని తొలగించామన్నారు. వర్షపు నీరు నిల్వలు లేకుండా మురుగు పారుదల సౌకర్యాలను పునరుద్ధరించే పనులను ముమ్మరం చేశామన్నారు. పర్యటనలో వాటర్ స్కీముకు సంబంధించిన ట్యాంక్ పరిసరాలు, నీటి నాణ్యత పరీక్షలు, రిజిస్టర్లు , పారిశుధ్య పనులు పరిశీలించారు.

బాధితులకు నిత్యావసరాల పంపిణీ

మండలంలో 117 కుటుంబాల్లోని 422 మందికి గురువారం నిత్యావసరాలు పంపిణీ చేసినట్లు తహశీల్దార్ కె.శ్రీనివాసశర్మ తెలిపారు. వ్యక్తిగతంగా ప్రతి వ్యక్తికి 1000 చొప్పున, కుటుంబానికి 3000 రూపాయలు చెల్లింపు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు లీటరు మంచి నూనె, కేజీ ఉల్లిపాయలు, కేజీ ఆలుగడ్డలు , కేజీ చక్కెర , పంపిణీ చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో ఊహారాణి

పేదలకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

మొంథా తుఫాన్ ప్రభావంతో పట్టణంలో అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న పేదలకు గురువారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పట్టణంలో 8 పునరావాస కేంద్రాలలో ఉన్న 615 మందికి 25 కేజీల చొప్పున బియ్యం, నగదు, కూరగాయలు, సరుకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనా సింహ, తహసిల్దార్ కె.వి.గోపాలకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక, కమిషనర్ బి.రామ అప్పలనాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెదనందిపాడులో..

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక ఎస్సీ హాస్టల్లో పునరావాస కేంద్రంలోని తుపాను బాధితులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, జనసేన నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ నాయకులు జంపని హనుమంతరావు, టిడిపి మండల అధ్యక్షులు కోడూరి రాంబాబు, గ్రామ అధ్యక్షులు రావి శివరామ కృష్ణయ్య, ఐ టీడీపీ నాయకులు దివ్వి నాగరాజు గురువారం నివాత్యావసరాలు పంపిణీ చేశారు.

రైతులు తీవ్రంగా నష్టపోయారు

ప్రజాశక్తి - కొల్లిపర

తుఫాన్ ప్రభావంతో రైతులు భారీగా నష్టపోయారని తెనాలి మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం కొల్లిపర మండలంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనాలు వేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు కళ్ళం వెంకటప్పారెడ్డి, వంగా సుధాకర్ రెడ్డి, భీమవరం శివ కోటిరెడ్డి పాల్గొన్నారు.

20వేలు పరిహారం అందించాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరాకు రూ. 20,000/- పరిహారం అందించాలి పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని శేకూరు గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్ర మంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పంటను పరిశీలించి ఏవో సుబ్రమణ్యం

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని పుసులూరు గ్రామంలో తుఫాను వల్ల ముంపునకు గురైన వరి, ప్రత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి ఐ.సుబ్రమణ్యం గురువారం పరిశీలించారు. 295 ఎకరాలలో వరి పంట ముంపునకు గురి అయ్యిందని తెలిపారు. వరద ఉధృతి తగ్గే అవకాశం ఉందన్నారు. రైతుల పొలాల్లో నీరు తొలగిన తర్వాత యూరియా 25 కేజీలు ఒక ఎకరాకి చల్లుకోవాలన్నారు. వరిపంటలో పాముపొడ, ఆకు మచ్చ తెగులు రాకుండా ప్రోపికనోజిల్ లీటరు నీటి 1 ఎం.ఎల్. వాడాలన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికుఉల

331వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 331వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకులు కె.స్టీవెన్, యహెూషువ, ముసలా సాంబశివ రావు, బి. అంకయ్య, వై.సాంబశివరావు, షేక్ సుభాని, పిచ్చయ్య ప్రారంభించారు. దీక్షలో షేక్ ఇమాంభి, దేరంగుల రమణమ్మ, మొలక శారదా, డి.సువర్ణకుమారి, వి.రిబ్కా కూర్చున్నారు. కార్యక్రమంలో డినాగేశ్వరావు, ఆశీర్వాదం, గురవయ్య, శరమ్మా, శివకుమారి, రమాదేవి, ఆదినారాయణ, ఇశ్రాయిల్ పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న ఏవో వాసంతి

పొలాలను సందర్శించిన ఏవో వాసంతి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం, మేరికపూడి, నుదురుపాడు గ్రామాల్లోని పంట పొలాలను మండల వ్యవసాయశాఖ అధికారి జె.వాసంతి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు షేక్ సుభాని, ధర్మదర్శగ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్ నాగేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు.



కాల్వల్లో పూడిక తీస్తున్న కార్మికులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రజాశక్తి దినపత్రికలో "అధ్వానంగా ఎస్‌టి కాలనీ" వార్తకు అధికారులు స్పందించారు. పునరావాస కేంద్రాలలో ఉన్న వారి నివాసాల వద్ద శానిటేషన్ చేయడంలేదని, రోడ్లు, సైడ్ కాల్వల్లో పూడిక తీయడం లేదని ఎమ్మెల్యే రామాంజనేయులు, కలెక్టర్ వద్ద బాధితులు తెలిపారు. దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజా ఎస్సటి కాలనీలోని సైడ్ కాల్వలు పూడిక తీయించారు.

డీఎస్పీ కార్యాలయంలో ఓపెన్ హౌస్

ప్రజాశక్తి - తెనాలి

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక డి.ఎస్.పి. కార్యాలయంలో విద్యార్థులకు పోలీసుల పనితీరుపై అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. త్రీ టౌన్, టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ఏ విధంగా విధులు నిర్వహిస్తారు, రిసెప్షన్‌లో ఉన్న వారి విధులు, రైటర్ విధులు గురించి వివరించారు. ఆయుధాల పనితీరును తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కొన్ని అసాంఘిక శక్తులను అణిచివేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న అంశాలపై అవగాహన కల్పించారు. టూ టౌన్ సిఐ రాములనాయక్, త్రీ టౌన్ సిఐ ఎస్. సాంబశివరావు, ఎస్ఐలు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఎన్‌యు దూరవిద్య యూజీ, పీజీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం పరిధిలో ఈ ఏడాది జూలై, ఆగస్టు మాసాలలో జరిగిన పలు యూజీ, పీజీ కోర్సుల పరీక్ష ఫలితాలను వర్సిటీ ఇంఛార్జి విసి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఆర్. శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి సింహాచలంలు గురువారం విడుదల చేశారు. బిఏ, బీకాం, బి బి ఎ తృతీయ సెమిస్టర్, ఎంబీఏ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. నవంబర్ 12వ తేదీలోగా రీవాల్యుయేషన్ దరఖాస్తులు అందజేయాలని సూచించారు. యూజీ కోర్సులకు ప్రతి పేపర్‌కు రూ. 770 చొప్పున, పీజీ కోర్సులకు ప్రతి పేపరుకు రూ.960 చొప్పున ఫీజు చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పరీక్షల విభాగ కోఆర్డినేటర్ ఆచార్య డి. రామచంద్రన్, డిప్యూటీ రిజిస్ట్రార్ జైనలుద్దీన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు పి. కృష్ణవేణి, డి. కోదండపాణి, సూపరింటెండెంట్ టంకశాల వెంకటేశ్వర్లు, జవ్వాజి శ్రీనివాసరావు, మాధురి, దూర విద్య ఐసిటి డివిజన్ డైరెక్టర్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్క హాస్పిటల్‌లో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న వైద్యులు

ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ నెలను బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసంగా జరుపుకుంటున్న సందర్భంగా స్థానిక ఆర్క హాస్పిటల్‌లో గురువారం బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ రాజునాయుడు, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మంచాల హిమని, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం.హేమంత్ పాల్గొని రోగులకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని, ప్రతి మహిళ సంవత్సరానికి ఒకసారి మామోగ్రఫీ గానీ, స్వీయప పరీక్ష చేయించుకోవటం చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే సిబ్బంది, రోగులకు బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు, నివారణ పద్ధతులు, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఎర్లీ డిటెక్షన్ సేవ్స్ లైఫ్ అనే సందేశంతో ఈ కార్యక్రమన్ని నిర్వహించారు.

తుపాను నష్ట నివేదికలు అందజేయాలి

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా

ప్రజాశక్తి-గుంటూరు

మొంథా తుఫాన్ వలన జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తక్షణం నివేదిక అందజేయాలని సంబంధిత అధికారులను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మొంథా జిల్లా, ప్రాంతీయ ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియా ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి మొంథా తుఫాన్ నష్టంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో తుఫాన్ వలన ఆస్తి, పంటనష్టం, పశునష్టం, గహాల నష్టంపై జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 22వేల హెక్టార్లలో పంట నష్టం అంచనాలపై శాస్త్రవేత్తల బందంతో వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలనలో ఉన్నారని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. బుధవారం సాయంత్రానికి విద్యుత్‌ని పునరుద్దరించినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నామని, సూపర్ క్లోరినేషన్ చేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగసాయికుమార్ తెలిపారు. 228 ట్యాంకులను క్లోరినేషన్ చేశామని, నిల్వ వున్న నీటిని బయటకు పంపిస్తున్నామన్నారు. పశు సంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ 18 మండలాలో తుఫాన్‌పై విస్తతంగా అవగాహన కల్పించడంపై పశు నష్టం ఎక్కువగా లేదని, కొన్ని పశువులు చనిపోయిన వాటిని గురించి అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఆర్.డబ్ల్యూఎస్ అధికారి మాట్లాడుతూ తుఫాన్ వలన నష్టం ఏమీ లేదన్నారు. నగర కమిషనర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగలేదన్నారు. ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ వర్షాల వలన కెనాల్స్ ఓవర్‌ఫ్లో అయ్యాయని కెనాల్స్‌కు, ట్యాంకులకు ప్రమాదం లేదని కష్ణా పశ్చిమ డెల్టాలో కొన్ని డ్రైన్స్ డామేజ్ అయ్యాయని వివరించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రైతులకు పంట నష్ట పరిహారం త్వరగా అందించేందుకు వ్యవసాయ అధికారులు త్వరితగతిన ఎన్యూమరేషన్‌ను పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి తుఫాన్ నష్ట అంచనాలను సేకరించి నివేదికను త్వరిత గతిన అందజేయాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో వున్న వారికి ఇంటికి తిరిగి వెళ్ళే టప్పుడు ఒక వ్యక్తి అయితే వెయ్యి రూపాయలు, ముగ్గురు ఆపై సభ్యులు గల కుటుంబానికి మూడు వేల రూపాయల చొప్పున చెల్లించాలని, తమకు డబ్బుతో పాటు బియ్యం, నూనె, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు, పామ్ ఆయిల్‌తో కూడిన కిట్టులను అందించాల్సివున్నదని, పునరావాస కేంద్రాలలో వున్న వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె ఖజావలి, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ వి.జ్యోతి బసు, పశు సంవర్ధక శాఖ అధికారి సత్యనారాయణ, డి.ఎం.అండ్ హెచ్ ఓ. డా. విజయలక్ష్మి, ఏ.పి.ఎం.ఐ.పి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎల్. వజ్రశ్రీ, హౌసింగ్ పి.డి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఇ కె.కళ్యాణ్ చక్రవర్తి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వి. చెన్నయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిసోడియా

తుపాను బాధితులకు సరుకుల కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు



కిట్లు అందచేస్తున్న మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్

మొంథాతుపాన్ వలన ఇబ్బంది పడిన ప్రజలకు స్థానిక అంకమ్మనగర్, చౌత్రా సెంటర్‌లో గురువారం మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యే మొహమద్ నసీర్‌తో కలిసి తక్షణం సహాయంగా నిత్యావసర సరుకుల కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తుపాన్ అనంతరం వెంటనే బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలవటం ఎంతో భరోసాని ఇస్తుందన్నారు. స్థానిక చుట్టగుంట సెంటర్‌లోని మురికిపేట వాసులు గత 3నెలల నుండి వర్షాల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి ప్రస్తుతం తుఫాన్ వలన మరింత ఇబ్బందులు లేకుండా చుట్టగుంట పోలేరమ్మ గుడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంకి తీసుకెళ్లి సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే వారు కోలుకోవడానికి వీలు కలుగుతుందన్న లక్ష్యంతోనే ప్రభుత్వం సత్వర సహాయం ప్రకటించిందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ తుపాన్ నేపధ్యంలో జిఎంసి పరిధిలో 25 పునరావాస కేంద్రాల ద్వారా షుమారు 808 కుటుంబాలకు చెందిన 2222 మందికి షెల్టర్ కల్పించామన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ తుఫాన్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రాధమికంగా తక్షణం నిత్యావసర సరుకులు, ఆర్ధిక సాయం చేయడం వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని ప్రజలకు అండగా నిలవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సాటి మరొకరు ఉండరన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, కార్పొరేటర్లు అడకా పద్మావతి, ఖాజా మొహిద్దీన్ చిష్టి, ఈరంటి వరప్రసాద్, గుంటూరు పశ్చిమ, తూర్పు తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, సుభాని, నోడల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని కాకుమాను సరస్వతి కన్నుమూత

ప్రజాశక్తి - పెదనందిపాడు



నివాళులర్పిస్తున్న నాయకులు (ఇన్‌సెట్) సరస్వతి ఫోటో


సిపిఎం జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు మాతృమూర్తి, సిపిఎం అభిమాని కాకుమాను సరస్వతి (80) గురువారం పెదనందిపాడు లోని వారి స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూశారు. ఆమె భౌతిక కాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఈమని అప్పారావు, కె నళినీకాంత్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వారి మృతి కుటుంబానికి తీరని లోటు అన్నారు. కాకుమాను నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగాను, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పూర్తి కాలం కార్యకర్తగా పనిచేశారని తెలిపారు. వారు ఆ విధంగా పనిచేయడానికి వారి తల్లి, కుటుంబ సభ్యులు అందించిన సహకారం ఎంతో ఉంది అని తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు పెదనందిపాడులో అంత్యక్రియలు నిర్వహిస్తారని ఆమె కుమారుడు కాకుమాను నాగేశ్వరరావు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ కాకుమాను సరస్వతి మృతికి సంతాపం తెలిపారు. సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, పసుపులేటి శేషగిరిరావు, కన్నెగంటి చంద్రరావు నివాళులర్పించారు.

పంటల రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

వ్యవసాయశాఖ జేడీ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

తుపాను ముంపునకు గురైన పంటలకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి రైతులు వీలైనంత త్వరగా నీరు తొలగించి అంతర కషిచేసి, నేల ఆరే విధంగా చేయాలన్నారు. అధిక తేమ వలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో వుండవని, అటువంటి పరిస్థితులలో మొక్కలు ఎర్రబడటం, వడలటం, ఎండిపోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు 2శాతం (20 గ్రాములు) యూరియా గానీ, 2శాతం (20గ్రాముల) పొటాషియం నైట్రేట్‌ను, 1శాతం (10 గ్రాములు) మెగ్నీషియం సల్ఫేట్‌తో లీటరు నీటికి కలిపి 5-7 రోజుల వ్యవధితో రెండు మూడు సార్లు పిచికారీ చేయాలని సూచించారు.ఎండ ఉన్న సమయంలోనే పిచికారీ చేయాలని, చల్లగా ఉంటే నీటిముంపునకు గురైన మొక్కలు పోషకాలను సమర్ధవంతంగా తీసుకోలేవని చెప్పారు.గాలిలో తేమ ఎక్కువగా వుండటం వలన పురుగులు, తెగుళ్ళ వ్యాప్తి చెందటానికి అవకాశం వుందని, అందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెరుగుదల దశలో వరి పైరుకు ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటికి పంపించాలని చెప్పారు. ఒక ఎకరానికి 25 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ ఎరువులను వేయాలన్నారు. వరిలో పాముపొద తెగులు ఉధతి ఎక్కువ కావడానికి అవకాశము ఉందని, ఈ తెగులు దుబ్బు చేసిన దశ నుండి ఆకులపై మచ్చలు ఏర్పడతాయన్నారు. ఉధృతి ఎక్కువైతే మొక్కలు ఎండిపోతాయని, నివారణకు ప్రొసికొనజోల్ ఒక మిల్లీ లీటరు లేదా వాలిడామైసిన్ గానీ, హెక్సాకొనజోల్ 2 మిల్లీ లీటరు నీటిలో కలిపి డబ్బు బాగా తడిచేలా 15 రోజులు వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. ముంపు పరిస్థితులు నెలకొన్నప్పుడు అగ్గితెగులు ఉధృతికి వాతావరణం అకూలంగా ఉంటుందని, అగ్గి తెగులు సోకినప్పుడు ముదురు ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడి ఆకులు ఎర్రబడతాయన్నారు. క్రమేణా మచ్చలు కలిసిపోయి వంట ఎండిపోయినట్లు ఉంటుం దన్నారు. దీనిని నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు గానీ, క్లాసుగామైసిన్ 2 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. పొట్ట దశలో ఉన్న వరి పైరుకు సంబంధించి వాలిపోయిన చేనులో నాలుగైదు దుబ్బులు చొప్పున కలిపి కట్టి పైరుని నిలబెట్టాలన్నారు. లేవదీసి కట్టిన చేనుకు పొడ తెగులు ఆశించే అవకాశం ఎక్కువ, దీని నివారణకు ప్రోపి కొనజోల్ 1 మిల్లీ లీటరు గానీ, వాటిలామైసిన్ 2 మిల్లీ లీటరు గానీ, హెక్సాకొనజోల్ 2 మిల్లీ లీటరు నీటిలో కలిపి డబ్బు బాగా తడిచేలా 15 రోజులు వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు.కోత దశలో ఉన్న పంట వర్షాల వలన గింజలు మొలకెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కోతకు ముందు వర్షాలు వస్తే వరి వెన్నుల మీద ఐదు శాతం ఉప్పు నీరు (లీటరు నీటికి 50 గ్రా. ఉప్పును కలిపి) పిచికారీ చేయాలన్నారు.



డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం శివ భాస్కర్ ఎన్క్లేవ్ బహుళ అంతస్తుల భవనంలో నివసిస్తున్న నివాస ప్రాంత ప్రజలకు ఆ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య పరిష్కారం కొరకు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు తాడేపల్లి మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2019 వ సంవత్సరం తాడేపల్లి మండల పరిధిలోని వడ్డేశ్వరం పరిధిలోని శివ భాస్కర్ ఎంక్లేవ్ బహుళ అంతస్తుల భవనాన్ని గ్రామపంచాయతీగా ఉన్నప్పుడే 20 ఫ్లాట్లతో నిర్వాహకులు నిర్మించారని అన్నారు. 20 కుటుంబాలు తో సుమారు వందమంది ఆ అపార్ట్మెంట్ లోనే జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీగా ఉన్న వడ్డేశ్వరంను తాడేపల్లి మున్సిపల్ లో విలీనం చేసిన తర్వాత ప్రజల సంతోషించారని అన్నారు. ప్రతి సంవత్సరం మున్సిపల్ అధికారులకు పన్నులు కూడా రూ.లక్ష చెల్లిస్తున్నారని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల నుండి ఈ ప్రాం తంలో ఎటువంటి మౌలిక వసతులు అధి కారులు కల్పించలేదన్నారు. పరిసరాలలో వాడిన వ్యర్ధపు మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి దుర్గంధం వెదజల్లే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ వ్యర్ధపు మురుగునీరు వలన దోమలు ప్రబలి, అపార్ట్మెంట్ వాసులు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన చెందారు. శివ భాస్కర్ ఎన్క్లేవ్ బహులంతస్తులు భవనం వద్ద వేసిన బోరు నీరు కూడా కలుషితమై, కంపు కొట్టే పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే తాడేపల్లి మున్సిపల్ అధికారులు అపార్ట్మెంట్ వాసుల సమస్యను పరిష్కరించే విధంగా పరిసరాలలో వాడిన వ్యర్థపు నీరు బయటకు పోయే విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు.



మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న వి వెంకటేశ్వర్లు